RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 148 | గురువారం 08 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

2 లో..

రాహుల్ గాంధీ సర్‌ప్రైజ్ ట్రిక్..

పోలీసుల ప్లాన్‌ను ఎలా మార్చారు..

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు ప్రతిపక్ష ఎంపీలు చేపట్టిన మార్చ్‌ను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ప్రతిపక్ష ఎంపీలను అరెస్ట్ చేసి తీసుకెళ్లిపోతే నిరసన అక్కడితో ముగిసిపోతుందని భావించారు. అయితే ఆ సమయంలో రాహుల్ గాంధీ అనూహ్యంగా వ్యవహరించారు. దీంతో సాధారణ మార్చ్ కాస్తా గంటల తరబడి సాగిన ధర్నాగా మారింది. మొదట రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు మార్చ్ ప్రారంభించారు. పోలీ సులు మార్గమధ్యంలో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. పలువురు ప్రతి పక్ష నేతలను అదుపులోకి తీసుకుని బస్సులోకి ఎక్కించారు. ప్రియాంక కూడా బస్సు ఎక్కి కూర్చున్నారు. అయితే రాహుల్ గాంధీ అక్కడితో నిరసనను ఆపెయ్యాలని అనుకోలేదు.

2047 నాటికి అభివృద్ధి చెందిన

దేశంగా భారత్

2 లో..

దేశం చిన్న లక్ష్యాలతో సంతృప్తి చెందకూడదు

భారీ ఆశయాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదే

ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను నిలపడం

ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడం

ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం

ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం

25 ఏళ్ల పాలనపై ప్రధాని మోదీ ప్రసంగం..

దేశ అభివృద్ధి లక్ష్యాలకు మరింత ఊపునిచ్చేలా ప్రధాని నరేంద్ర మోదీ కొత్త నినాదాన్ని ఇచ్చారు. 'మనం సాధిస్తాం' అనే సంకల్పంతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. తన 25 ఏళ్ల ప్రజా సేవ పూర్తయిన సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలు, భారత్ లక్ష్యాలను ఆయన ప్రస్తావించారు. దేశం చిన్న లక్ష్యాలతో సంతృప్తి చెందకూడదని, భారీ ఆశయాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదేనని ప్రధాని మోదీ అన్నారు. ఈ మేరకు ఐదు కీలక లక్ష్యాలను ప్రకటించారు. ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను నిలపడం, ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడం, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం, ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం, అంతరిక్షంలో మానవుడిని అడుగుపెట్టించడం తమ ప్రధాన సంకల్పాలని ప్రధాని తెలిపారు. మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రస్తావించిన ప్రతిసారీ సభలోని ప్రజలు, కార్యకర్తలు 'మనం సాధిస్తాం' అంటూ ఉత్సాహంగా స్పందించారు.

2

సీఈసీ, ఈసీల

నియామకాలపై భిన్న తీర్పులు.. పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకారం

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకాలపై సెప్టెంబర్ 23న వెలువడిన భిన్న తీర్పులను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఈరోజు అంగీకరించింది. సీఈసీ, ఈసీల నియామకాలకు సంబంధించిన 2023 నాటి చట్టంపై కోర్టులో దాఖలైన పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణ జరపాలా.. వద్దా? అనే విషయంపై గత నెల 23న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

యాదాద్రి పవర్ ప్లాంట్

పాపం ఎవరిది..

హరీశ్ రావుపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్

2

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పీక్ డిమాండ్ 19, 892 మెగావాట్స్‌కు పెరిగిందని.. అయినా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అభినందించాల్సింది పోయి కొందరు అదే పనిగా విమర్శిస్తున్నారని.. అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

2

మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులు..

రూ.1,108 కోట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధితో పాటు ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి కలిపి రూ.1,108.27 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది.

నాపై 45 ఎఫ్ఐఆర్‌లు.. ఒక్కో

కేసు ఒక్కో మెడల్: రాహుల్ గాంధీ

తనపై ఇప్పటివరకు 45 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, వాటిలో ప్రతి ఒక్కదాన్నీ తాను మెడల్‌గా భావిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి చేపట్టిన నిరసనల నేపథ్యంలో రాహుల్ మాట్లాడారు. తనపై నమోదైన కేసులకు తాను భయపడబోనని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని అక్టోబర్ 6న పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వైపు మార్చ్ చేపట్టారు.

2

యూపీఐ ఛార్జీల వల్ల లావాదేవీలు తగ్గవు: ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు..

ఢిల్లీని కుదిపేసిన భూకంపం.. పలు ప్రాంతాల్లో ప్రకంపనలు

2

రాహుల్ గాంధీ సర్‌ప్రైజ్ ట్రిక్.. పోలీసుల ప్లాన్‌ను ఎలా మార్చారు..

ఇంటర్నెట్ డెస్క్:

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు ప్రతిపక్ష ఎంపీలు చేపట్టిన మార్చ్‌ను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ప్రతిపక్ష ఎంపీలను అరెస్ట్ చేసి తీసుకెళ్లిపోతే నిరసన అక్కడితో ముగిసిపోతుందని భావించారు. అయితే ఆ సమయంలో రాహుల్ గాంధీ అనూహ్యంగా వ్యవహరించారు. దీంతో సాధారణ మార్చ్ కాస్తా గంటల తరబడి సాగిన ధర్నాగా మారింది. మొదట రాహుల్ గాంధీతో పాటు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు మార్చ్ ప్రారంభించారు. పోలీసులు మార్గమధ్యంలో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. పలువురు ప్రతిపక్ష నేతలను అదుపులోకి తీసుకుని బస్సులోకి ఎక్కించారు. ప్రియాంక కూడా బస్సు ఎక్కి కూర్చున్నారు. అయితే రాహుల్ గాంధీ అక్కడితో నిరసనను ఆపెయ్యాలని అనుకోలేదు. బారికేడ్ ఎక్కి, ఎన్నికల సంఘం కార్యాలయానికి సమీపంలోని ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి వెళ్లారు. రాహుల్ సూచన మేరకు ప్రియాంక కూడా అక్కడికి వచ్చారు. ఆ తర్వాత మిగిలిన ఎంపీలు కూడా అక్కడకు చేరుకున్నారు. ఆ ప్రదేశం ఎన్నికల సంఘం కార్యాలయానికి సుమారు 200 మీటర్ల దూరంలో ఉంది. ప్రతిపక్ష ఎంపీలు అక్కడే నిరసన కొనసాగించారు. రాహుల్ అనూహ్య నిర్ణయంతో ఒక సాధారణ మార్చ్ కాస్తా ఎనిమిది నుంచి తొమ్మిది గంటలపాటు కొనసాగిన స్టాండ్‌ఆఫ్‌గా మారింది. దాదాపు తొమ్మిది గంటల తర్వాత పోలీసులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలను అక్కడి నుంచి తొలగించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విడుదల చేశారు.

సీఈసీ, ఈసీల నియామకాలపై భిన్న తీర్పులు.. పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకారం

ఇంటర్నెట్ డెస్క్:

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకాలపై సెప్టెంబర్ 23న వెలువడిన భిన్న తీర్పులను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఈరోజు (బుధవారం) అంగీకరించింది. సీఈసీ, ఈసీల నియామకాలకు సంబంధించిన 2023 నాటి చట్టంపై కోర్టులో దాఖలైన పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణ జరపాలా.. వద్దా? అనే విషయంపై గత నెల 23న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించాలని జస్టిస్ దీపాంకర్ దత్తా అభిప్రాయపడితే, దీనిపై ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరపాలని జస్టిస్ శర్మ అభిప్రాయపడ్డారు. భిన్న తీర్పుల నేపథ్యంలో తగిన ధర్మాసనం ఏర్పాటు కోసం పిటిషనర్లు సీజేఐ దగ్గరకు వెళ్లారు. ఈ సందర్భంగా పిటిషన్‌ను పరిశీలించి, సరైన నిర్ణయం తీసుకుంటామని సీజేఐ సూర్యకాంత్ వెల్లడించారు.

యాదాద్రి పవర్ ప్లాంట్ పాపం ఎవరిది..

హరీశ్ రావుపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్

హైదరాబాద్,

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పీక్ డిమాండ్ 19, 892 మెగావాట్స్‌కు పెరిగిందని.. అయినా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. అభినందించాల్సింది పోయి కొందరు అదే పనిగా విమర్శిస్తున్నారని.. అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్రతిష్ఠ పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదేళ్లు మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ఇలా మాట్లాడటం సరికాదని విమర్శించారు. జెన్‌కో(+జుచీజూ), ట్రాన్స్‌కో(ు=చీూజూ)ను ప్రైవేటుపరం చేస్తారని కొందరు రాస్తున్నారని.. దాన్ని మరికొందరు ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ మీద ప్రేమ ఉంటే నష్టం చేసే ప్రచారం మానాలని హితవుపలికారు. విద్యుత్ సరఫరాపై ప్రతిపక్షాలు బురదజల్లి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. తమకు రాజకీయాల లబ్ధి కంటే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ముఖ్యమని స్పష్టం చేశారు.

ఆ పాపం ఎవరిది..

యాదాద్రి పవర్ ప్లాంట్ భారం పాపం ఎవరిదని భట్టి ప్రశ్నించారు. ఎక్కడైనా కోల్ లింకేజి చేసుకుని థర్మల్ పవర్ ప్లాంట్ పెడతారని.. సింగరేణి నుంచి కోల్ సరఫరా చేయిస్తామని చెప్పి యాదాద్రి ప్లాంట్ మొదలు పెట్టారని గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కానీ దానికి కావాల్సిన +9 కోల్ సింగరేణి వద్ద లేదని అన్నారు. అయినా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రాజెక్ట్ మొదలు పెట్టారని ఆరోపించారు. యాదాద్రికి ప్రతి ఏటా 14 మిలియన్ టన్నుల కోల్ అవసరమని.. 7 మిలియన్ టన్నుల కోల్ సింగరేణి నుంచి సరఫరా చేస్తామని ఎంఓయూ చేశారని గుర్తుచేశారు. మరో 50శాతం కోల్ ఇంపోర్ట్ చేసుకుంటామని అన్నారని తెలిపారు. 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి కోల్ తేలేదని.. ఇంపోర్ట్ చేసుకోలేదని వ్యాఖ్యానించారు. 2022 ఏప్రిల్‌లో మొత్తం కోల్ మళ్లీ సింగరేణి నుంచే సరఫరా చేస్తుందని మరో అగ్రిమెంట్ చేశారని గుర్తుచేశారు. అసలు సింగరేణి వద్ద యాదాద్రి ప్లాంట్‌కు అవసరమైన +9 కోల్ లేనేలేదని.. కోల్ లేకుండా యాదాద్రి ప్లాంట్ కట్టి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలకు లాభం చేశారా?.. నష్టమా?

యాదాద్రి కారణంగా రూ.40వేల కోట్ల అదనపు భారం పడుతోందని భట్టి తెలిపారు. 'మీరు వేసిన భారం ప్రజలపై పడుతోంది. మీరు ప్రజలకు లాభం చేశారా? నష్టం చేశారా? ఇన్ని తప్పులు చేసి యాదాద్రి ముందుకు వెళ్లి ధర్నా చేస్తాం అంటే ఏమనాలి. మాకు ప్లానింగ్ ఉంది కాబట్టే మణుగూరు వద్ద ఇంకో ప్లాంట్ పెట్టాం. 89.6 మిలియన్ యూనిట్ల విద్యుత్ థర్మల్ పవర్ ఉత్పత్తి చేశాం. హరీశ్ రావు నోరుందని అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు' అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

హరీశ్‌కు ఛాలెంజ్

బొగ్గు లేకుండా యాద్రాద్రి ప్లాంట్ కట్టింది నిజం కాదా అని మాజీ మంత్రి హరీశ్ రావుకు ఉపముఖ్యమంత్రి సవాల్ చేశారు. బొగ్గు లింక్ చేసి ఉంటే ప్లాంట్ ఎందుకు నడవదని నిలదీశారు. కాగితాలపై అన్నీ అబద్ధాలు రాసి వెళ్లారని మండిపడ్డారు. 2014–24 మధ్య 14 కోల్ బ్లాక్స్ మూతపడ్డాయని.. దాంతో ఉత్పత్తి సామర్థ్యం భారీగా తగ్గిందని చెప్పారు. సింగరేణి టెండర్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారని.. సింగరేణిని అనేక ఇబ్బందులు పెట్టారని ఫైర్ అయ్యారు. సింగరేణి కోల్ సరఫరా పబ్లిక్ హియరింగ్‌పై కొందరు ఎన్జీటీకి వెళ్తే ఏం ప్రయత్నం చేశారని హరీశ్‌ను ప్రశ్నించారు. తాము వచ్చాక కోల్ సరఫరా చేసి మూడు యూనిట్లును ప్రారంభించినట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

దేశం చిన్న లక్ష్యాలతో సంతృప్తి చెందకూడదు
భారీ ఆశయాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదే
ప్రపంచంలోని టాప్-3 ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను నిలపడం
ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడం
ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం
ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం
25 ఏళ్ల పాలనపై ప్రధాని మోదీ ప్రసంగం..

న్యూఢిల్లీ:

దేశ అభివృద్ధి లక్ష్యాలకు మరింత ఊపునిచ్చేలా ప్రధాని నరేంద్ర మోదీ కొత్త నినాదాన్ని ఇచ్చారు. 'మనం సాధిస్తాం' అనే సంకల్పంతో భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. తన 25 ఏళ్ల ప్రజా సేవ పూర్తయిన సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలు, భారత్ లక్ష్యాలను ఆయన ప్రస్తావించారు. దేశం చిన్న లక్ష్యాలతో సంతృప్తి చెందకూడదని, భారీ ఆశయాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదేనని ప్రధాని మోదీ అన్నారు. ఈ మేరకు ఐదు కీలక లక్ష్యాలను ప్రకటించారు. ప్రపంచంలోని టాప్–3 ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను నిలపడం, ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడం, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగడం, ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం, అంతరిక్షంలో మానవుడిని అడుగుపెట్టించడం తమ ప్రధాన సంకల్పాలని ప్రధాని తెలిపారు. మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రస్తావించిన ప్రతిసారీ సభలోని ప్రజలు, కార్యకర్తలు 'మనం సాధిస్తాం' అంటూ ఉత్సాహంగా స్పందించారు. కాగా, ఈ ఉత్సాహం దేశ ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. కరోనా మహమ్మారి, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య సంక్షోభం వంటి ప్రపంచ సవాళ్ల మధ్య భారత్ ఆర్థికంగా స్థిరంగా ముందుకు సాగిందని ప్రధాని చెప్పారు. గతంలో సంక్షోభం వస్తే భారత ఆర్థిక వ్యవస్థపై ఆందోళన ఉండేదని, ఇప్పుడు భారత్ స్థైర్యం గురించి ప్రపంచం మాట్లాడుతోందన్నారు. మరోవైపు, తయారీ రంగాన్ని బలోపేతం చేసి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ ఆర్థిక శక్తిని పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఐదు లక్ష్యాల ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడమే అంతిమ లక్ష్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులు.. రూ.1,108 కోట్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్,

మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధితో పాటు ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి కలిపి రూ.1,108.27 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ మేరకు ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మంచిరేవులలో ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధి పనులకు రూ.948.65 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆలయ సముదాయంలో రాజగోపురాలు, యాగశాల, పుష్కరిణి తదితర నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి మరో రూ.159.62 కోట్లు కేటాయించింది. 30 మీటర్లు.. 100 అడుగుల వెడల్పుతో ఆరు లేన్ల రోడ్డును నిర్మించనున్నారు. ఇస్తానా విల్లాస్ నుంచి కీర్తి వెస్ట్‌విండ్ విల్లాస్ వరకు సుమారు 2.50 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఈ ఆరు లేన్ల రహదారి గ్రేహౌండ్స్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రాంతాలకు అనుసంధానం కానుంది. అలాగే మూసీ రివర్‌ఫ్రంట్ రోడ్ నెట్‌వర్క్‌తో ఓంకారేశ్వర ఆలయ సముదాయానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించనున్నారు.

మరో కీలక నిర్ణయం

మూసీ ప్రాజెక్ట్‌లో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధికి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేసింది. రూ.700 కోట్ల ఆలయ ప్రాజెక్ట్‌కు టెక్నికల్ కమిటీ సాంకేతిక మార్గదర్శకత్వం అందించనుంది. డిజైన్లు, డీపీఆర్‌లు, రేట్లు, టెండర్లపై కమిటీకి కీలక బాధ్యతలు అప్పగించారు. దీనికి సంబంధించి సర్కార్ +.ా.\=.చీశీ.929ను జారీ చేసింది. ఈ కమిటీలో ఆర్ అండ్ బీ ఇంజనీర్ ఇన్ చీఫ్– కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఇన్ చీఫ్– కో–చైర్మన్‌గా, అలాగే వీ=ణజూ చీఫ్ ఇంజనీర్–కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ఎండోమెంట్స్ చీఫ్ ఇంజనీర్, ఆలయ ఆర్కిటెక్చర్ నిపుణుడు డా.ఈ.శివనాగిరెడ్డి, ఫైనాన్స్ శాఖ అదనపు కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు.

యూపీఐ ఛార్జీల వల్ల లావాదేవీలు తగ్గవు: ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు..

ఇంటర్నెట్ డెస్క్:

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (ఖూ×) లావాదేవీలపై కొత్తగా తీసుకురానున్న వ్యాపారి రుసుముల ప్రభావం గురించి భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వల్ప రుసుము విధించినంత మాత్రాన యూపీఐ లావాదేవీల సంఖ్యపై పెద్దగా ప్రభావం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. అక్టోబర్ 15 నుంచి ఎంపిక చేసిన వ్యాపార చెల్లింపులపై వ్యాపారి తగ్గింపు రుసుము విధానం అమల్లోకి రానుంది. రూ.2,000కు మించి వ్యాపారికి చేసే యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం రుసుము వర్తిస్తుంది. అయితే ఒక్క లావాదేవీకి ఈ రుసుము గరిష్ఠంగా రూ.300కు పరిమితం అవుతుంది. ఈ రుసుమును వినియోగదారుల నుంచి వసూలు చేయరు. అర్హత కలిగిన వ్యాపారులే ఈ రుసుమును భరించాల్సి ఉంటుంది. రూ.2,000 వరకు ఉండే చెల్లింపులు, వ్యక్తి నుంచి వ్యక్తికి చేసే యూపీఐ బదిలీలు ఉచితంగానే కొనసాగుతాయి. చిన్న వ్యాపారులకు వర్తించే సున్నా రుసుము విధానంలోని లావాదేవీలకు కూడా మినహాయింపు ఉంటుంది. ప్రభుత్వం అంచనా ప్రకారం కొత్త రుసుము విధానం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా వ్యక్తి నుంచి వ్యాపారికి జరిగే యూపీఐ లావాదేవీల్లో దాదాపు 96 శాతం ఎలాంటి మార్పు లేకుండా కొనసాగనున్నాయి (ఖూ× టవవ రాక్షీశీఎవతీ 15). కొత్త రుసుముల వల్ల యూపీఐ లావాదేవీల సంఖ్యలో ఎలాంటి తగ్గుదలా కనిపించదని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. యూపీఐ వ్యవస్థను నిర్వహించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రత, సాంకేతిక వ్యవస్థలకు భారీగా ఖర్చు అవుతోంది. అందుకే వ్యాపారుల నుంచి స్వల్ప మొత్తంలో వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు.

నాపై 45 ఎఫ్ఐఆర్‌లు.. ఒక్కో కేసు ఒక్కో మెడల్: రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

తనపై ఇప్పటివరకు 45 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, వాటిలో ప్రతి ఒక్కదాన్నీ తాను మెడల్‌గా భావిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి చేపట్టిన నిరసనల నేపథ్యంలో రాహుల్ మాట్లాడారు. తనపై నమోదైన కేసులకు తాను భయపడబోనని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై తమ అభ్యంతరాలను ఎన్నికల సంఘం వినాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రతిపక్ష ఎంపీలు అక్టోబర్ 6న పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వైపు మార్చ్ చేపట్టారు. మార్చ్‌ను పోలీసులు అడ్డుకోవడంతో ఆకాశవాణి భవన్ వద్ద ఎంపీలు బైఠాయించి దాదాపు ఎనిమిది గంటలపాటు నిరసనను కొనసాగించారు. అనుమతి లేకుండా ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి ప్రవేశించారనే కారణంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు మరికొందరిపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే తనపై కేసుల గురించి రాహుల్ గాంధీ స్పందించారు. తనపై నమోదయ్యే ఒక్కో ఎఫ్ఐఆర్ తనకు ఒక్కో మెడల్‌తో సమానమని అన్నారు.తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని, అవి 100కు చేరాలని కోరుకుంటున్నానని రాహుల్ అన్నార. హక్కుల కోసం పోరాడతానని, ఎఫ్ఐఆర్‌లకు భయపడనని వ్యాఖ్యానించారు. సుమారు 300 మంది లోక్‌సభ ఎంపీలు మంగళవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను కలవాలనుకున్నారని, అయితే వారికి ఆ అవకాశం కల్పించలేదని అన్నారు. 'ఈరోజు జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలనేది మా ప్రణాళిక. జ్ఞానేష్ కుమార్ చట్టబద్ధమైన సీఈసీ కాదని మేము దేశానికి చెప్పాలనుకుంటున్నాము. వీరు దేశద్రోహులు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి' అని రాహుల్ గాంధీ అన్నారు.

ఢిల్లీని కుదిపేసిన భూకంపం.. పలు ప్రాంతాల్లో ప్రకంపనలు

ఇంటర్నెట్ డెస్క్:

దేశ రాజధాని ఢిల్లీ సహా పరిసర ప్రాంతాల్లో మంగళవారం రాత్రి భూప్రకంపనలు కలకలం రేపాయి. రాత్రి సుమారు 10:20 గంటల సమయంలో ఉత్తరాఖండ్‌లోని చమోలీ ప్రాంతంలో భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.9గా నమోదైనట్లు సమాచారం. ఈ ప్రకంపనలు ఢిల్లీ సహా పరిసర ప్రాంతాల్లోనూ స్పష్టంగా కనిపించినట్టు స్థానికులు తెలిపారు.

ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.భూకంపం సంభవించిన కొద్దిసేపటి తర్వాత జాతీయ భూకంప శాస్త్ర కేంద్రం రాత్రి సుమారు 10:40 గంటలకు దీనిపై నిర్ధారణ వెలువరించింది. ఢిల్లీతో పాటు హరియాణా, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ భూ ప్రకంపనలు సంభవించినట్టు తెలుస్తోంది. అయితే.. ప్రకంపనలతో ఎలాంటి నష్టం వాటిల్లిందన్న సమాచారం ప్రస్తుతానికి తెలియరాలేదు. భూకంప కేంద్రం చమోలీ ప్రాంతంలో ఉండటంతో అక్కడి పరిస్థితులపై కూడా అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

పోషణతోనే ఆరోగ్యవంతమైన సమాజం

చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 07 (అన్వేషనేత్రం):

పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బ్లాంకెట్ హాల్‌లో తొమ్మిదో పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కుటుంబంలో పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సిడిపిఓ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్లు జహీర్, తాహెర్, అంజలి, వీరమ్మ, నాగమ్మ, కళావతి, జ్యోతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

పోలీస్ అధికారులు ఎవ్వరూ ఫోన్ లో డిజిటల్ అరెస్ట్ చేయరు

జిల్లా ఎస్పీ కె. నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 07 (అన్వేషనేత్రం):

సైబర్ మోసాల నివారణ, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా, "సైబర్ జాగ్రత్త్ దివాస్" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైబర్ మోసాల నివారణ, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ధ్రువీకరించండి "ఆగండి, ఆలోచించండి, ధృవీకరించిండి నిర్ణయం తీసుకోండి" అనే నినాదంతో రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ సంబంధిత అధికారులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు డిజిటల్ అవగాహన, సైబర్ భద్రతపై జ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల వారిని కూడా అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ "సైబర్ వారియర్"గా మారి సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనుమానిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా సందేశాలు, అనుమానాస్పద లింకులను అనుసరించవద్దని కలెక్టర్ సూచించారు. తెలియని వ్యక్తులు సూచించే పెట్టుబడులు, ఆన్‌లైన్ టాస్కులు, అధిక లాభాల పథకాలలో భద్రతను నిర్ధారించుకోకుండా డబ్బులు పెట్టుబడి పెట్టవద్దన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే అత్యాశకు లోనుకావద్దని ప్రజలను హెచ్చరించారు. తెలియని అనుమానస్పద లింకులపై అనుసరించి అపరిచితులకు డబ్బు పంపవద్దు, ఓటీపీ , పిన్ , సీవీవి , పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పవద్దు. అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. తక్కువ పెట్టుబడితో భారీ లాభాలు వస్తాయనే ఆఫర్లను నమ్మవద్దు. సోషల్ మీడియాలో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను పంచుకోవద్దు. పోలీస్, సిబిఐ , సిఐడి , ఆర్బీఐ వంటి సంస్థల పేరుతో వచ్చే బెదిరింపు కాల్స్‌ను నమ్మవద్దు. "డిజిటల్ అరెస్ట్" పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి లేదా ఎిఎవతీఎతీఅఎవ.ప్రశీజ.ఱఅలో ఫిర్యాదు చేయాలి అని కలక్టర్ అన్నారు.

జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ, సూర్యాపేట

జిల్లాలో సైబర్ నేరాల నివారణ కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి బుధవారం నిర్వహించే "పోలీస్ ప్రజాబరోసా", "సైబర్ జాగ్రత్త్ దివాస్" కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం సూచనల మేరకు జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. ప్రజల అత్యాశ, అవగాహన లోపాన్ని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లు, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, మెయిల్ తదితర మార్గాల ద్వారా ప్రజలను సంప్రదించి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని నమ్మించి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడులు, టాస్కులు, వర్చువల్ అకౌంట్ల పేరుతో నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లలో డబ్బులు జమ చేయించి, అకౌంట్‌లో భారీ మొత్తాలు ఉన్నట్లుగా చూపించి, వాటిని విత్‌డ్రా చేసుకునేందుకు మరింత డబ్బు చెల్లించాలని కోరుతూ మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. సీబీఐ, సీఐడీ, ఐబీ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థల పేర్లు ఉపయోగిస్తూ, పోలీస్ అధికారులు లేదా ఇతర అధికారుల ఫొటోలు, నకిలీ గుర్తింపు కార్డులు చూపిస్తూ వీడియో కాల్స్ చేసి "మీపై కేసు నమోదైంది", "మీ ఫోన్‌లో అక్రమ కార్యకలాపాలు గుర్తించాం", "మీరు డిజిటల్ అరెస్ట్‌లో ఉన్నారు" అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాల రవాణా, మనీలాండరింగ్, మానవ అక్రమ రవాణా తదితర నేరాలతో మీకు సంబంధం ఉందని చెప్పి కేసుల నుంచి తప్పించాలంటే డబ్బులు చెల్లించాలని కోరడం సైబర్ నేరగాళ్ల మోసపూరిత పద్ధతి అని తెలిపారు. "డిజిటల్ అరెస్ట్" అనే విధానం లేదని ప్రజలు స్పష్టంగా గుర్తించాలని ఎస్పీ సూచించారు. ఏ ప్రభుత్వ లేదా పోలీస్ అధికారి ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా బెదిరించి డబ్బులు చెల్లించాలని కోరితే నమ్మవద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. మోసానికి సంబంధించిన ఫోన్ నంబర్లు, మెసేజ్‌లు, లింకులు, బ్యాంక్ లావాదేవీ వివరాలు, స్క్రీన్‌షాట్‌లు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలని తెలిపారు."గోల్డెన్ అవర్"ను సద్వినియోగం చేసుకుంటే మోసపోయిన నగదును నిలిపివేయడం లేదా రికవరీ చేసే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. అందువల్ల మోసం జరిగిన విషయం దాచకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ అనుషా, సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, టెక్నికల్ టీమ్ ఎస్ఐ సాయిరామ్, ఆర్ఎస్ఐ సాయిరామ్, సురేష్, చివ్వెంల ఎస్ఐ మహేష్, జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ డిపార్ట్మెంట్ విభాగాల టౌన్,మండల కమిటీల ప్రకటన...!!

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశానుసారం వనపర్తి జిల్లా పరిధిలోని మండలాలు, మున్సిపల్ టౌన్‌లకు నూతన కమిటీలను బుధవారం ప్రకటించారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ రాజ్‌కుమార్ మండలాల వారీగా అధ్యక్షులు, కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు.

అనంతరం నూతనంగా నియమితులైన ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులకు డీసీసీ అధ్యక్షుడు శివసేనరెడ్డి నియామక పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు.

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆదేశాల మేరకు కమిటీల ఏర్పాటు చేపట్టినట్లు ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ రాజ్‌కుమార్ తెలిపారు. కమిటీల ఏర్పాటుకు సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మండల ఇన్‌చార్జిలు, జిల్లా కార్యవర్గ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ విభాగం నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొమురం భీం పోరాట స్ఫూర్తితో జర్నలిస్టులు ఉద్యమించాలి ..రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ

జోడేఘాట్ సాక్షిగా, జల్...జంగల్...జమీన్ తమ హక్కుగా గర్జించి,అణచివేతకు ఎదురు నిలిచి, అన్యాయానికి తలవంచకుండా, ఆదివాసీ బిడ్డల ఆత్మగౌరవం కోసం ఎదురొడ్డి పోరాడిన వీరుడు కొమురం భీం పోరాట స్ఫూర్తితో జర్నలిస్టులు హక్కుల సాధనకై ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ పిలుపు నిచ్చారు.

బుధవారం నాడు టీయూడబ్ల్యూజే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ, ఆసిఫాబాద్ పట్టణంలోని రోజ్ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో, కొమురం భీం ప్రాంగణంలో జరిగింది. ఈ సభకు ఆయన విశిష్ట అథితిగా హాజరై ప్రసంగించారు.

ఆసిఫాబాద్ అంటే అడవి మాత్రమే కాదని, ఆదివాసీ బిడ్డల

ఆత్మగౌరవానికి అది చిరునామా అని విరాహత్ అభివర్ణించారు. ఆసిఫాబాద్ ఒక జిల్లా మాత్రమే కాదని, కొమురం భీం పోరాట వారసత్వాన్ని మోస్తున్న నేల అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోరాటాలు, త్యాగాలు, విజయాలతో కూడిన సుదీర్ఘ చరిత్ర కలిగి ఉన్న ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమేనని ఆయన స్పష్టం చేసారు. జర్నలిస్టుల గొంతుకగా, 75ఏళ్ల నుండి మడమ తిప్పని పోరాటాలు చేస్తున్న గొప్ప చరిత్ర తమ సంఘానికి ఉందని, తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలు తమ సంఘం సాధించినవేనని ఆయన స్పష్టం చేసారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకో, ప్రభుత్వానికో అనుబంధంగా పనిచేయలేదని,

జర్నలిస్టుల, మీడియా పక్షపాతిగా నిలబడి రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్నట్లు విరాహత్ అలీ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించడం సరైంది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ స్కీమ్ అమలుకాక పోవడంతో అప్పులు చేసి చికిత్స పొందుతున్నారని, మరి కొందరు అప్పులు చేసే స్థోమత లేక అనారోగ్యాలతో తనువు చాలిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. అలాగే ఇండ్లు, ఇంటి స్థలాల హామీని ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడంతో జర్నలిస్టుల్లో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టుల ప్రధాన సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని విరాహత్ అలీ కోరారు. గౌరవ అథితిగా హాజరైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ మాట్లాడుతూ, ట్రేడ్ యూనియన్ నియమావళికి అనుగుణంగా సంస్థాగత నిర్మాణంతో రాష్ట్రంలో కొనసాగుతున్న ఏకైక జర్నలిస్టుల సంఘం తమదేనని ఆయన పేర్కొన్నారు. 33జిల్లాల్లో వేలాది జర్నలిస్టుల సభ్యత్వాలతో తమ సంఘం శాఖలు బలోపేతంగా పనిచేస్తున్నట్లు రాంనారాయణ స్పష్టం చేసారు. జర్నలిస్టుల సంక్షేమం తప్పా, వేరే వ్యామోహాలు తమకు లేవని ఆయన అన్నారు. ఇంకా ఈ సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్ రెడ్డి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ రహ్మాన్, సంపత్, యూనియన్ జిల్లా నాయకులు కృష్ణం రాజు, ప్రకాష్ గౌడ్, జమీల్, గిరిజా బాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 250మంది జర్నలిస్టులు మహాసభకు హాజరవ్వడం విశేషం.

కథనాల్లో వాస్తవాలు ఉండాలి

–జిల్లా కలెక్టర్ హరిత ప్రజా సమస్యలపై జర్నలిస్టులు రాసే కథనాల్లో వాస్తవాలు ఉంటేనే అవి విశ్వాసం పొందగలుగుతాయని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. టీయూడబ్ల్యూజే మహాసభకు ఆమె ముఖ్య అథితిగా హాజరై ప్రసంగించారు. ప్రజా క్షేత్రంలో అధికార యంత్రాంగంతో కలిసి జర్నలిస్టులు టీమ్ వర్క్ చేస్తే సత్ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి: =ౖాూ రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే

(హనుమకొండ – అన్వేషనేత్రం, అక్టోబర్ 07, 2026)

తెలంగాణ రాష్ట్రంలో దళిత, బహుజన, అణగారిన వర్గాలు, ముఖ్యంగా మాదిగ, మాదిగ ఉపకులాల హక్కుల కోసం గత 20 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత డాక్టర్ పెరమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి (=ౖాూ) రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉన్నత విద్యావంతుడిగా, సామాజిక కార్యకర్తగా, డాక్టర్‌గా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ విద్య, వైద్య రంగంలో ఎంతో సేవ చేశారని, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కూడా కీలక పాత్ర పోషించారని తెలిపారు. రామకృష్ణ హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని, రామకృష్ణ ట్రస్టుతో పాటు కాకతీయ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ (కేమాక్స్) అనే సహకార సంస్థను స్థాపించి పేద వర్గాలకు ఆర్థిక చేయూత అందించారని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ఎంతగానో కృషి చేశారని గుర్తుచేశారు.

సామాజిక న్యాయం కోసం నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలలో మాదిగ, దళిత, బహుజన వర్గాల యువతను చైతన్యం చేసి, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఫలాలు అందేలా పోరాడుతూ సమసమాజ నిర్మాణానికి పాటుపడుతున్నారని స్పష్టం చేశారు.

డీసీ తండాలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్

(వరంగల్ జిల్లా – అన్వేషనేత్రం, అక్టోబర్ 07, 2026)

వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డి.సి తండా దుర్గమ్మ గుడి ప్రాంగణంలో సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తొలి మ్యాచ్‌లో తలపడుతున్న దమ్మన్నపేట మరియు డి.సి తండా-2 క్రీడాకారులకు ఆయన టాస్ వేసి క్రికెట్ పోటీలను అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా అరూరి రమేష్ గారు మాట్లాడుతూ, నిత్యం తరగతి గదిలో పుస్తకాలతో బిజీగా ఉండే యువతకు ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు మానసిక ప్రశాంతతను ఇస్తాయని తెలిపారు. విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని, అదే స్ఫూర్తితో యువత ఆడాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడలలోనూ పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపినవారికి మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆటలు శారీరక దృఢత్వానికి మరియు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సేవాలాల్ యూత్ సభ్యులు ఈ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. తన తండ్రి గారి పేరిట 'అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ (ూా+ఫీ)' స్థాపించి, గత పది సంవత్సరాలలో అనేక క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి మానసికోల్లాసం, శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పెంపొందించే కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ గారు, కౌన్సిలర్లు, పట్టణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ఎన్నికల కమిషన్‌కు విశ్వసనీయత ఉందా?

గత 10 నెలల్లో 14 సార్లు, ఎన్నికల ప్రక్రియ అమలు విషయంలో, ఇసిఐఎన్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులతోసహా, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో విభేదించారని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' దర్యాప్తు వెలుగులోకి తెచ్చినప్పటికీ, అధికార బిజెపి దీనిని 'ఏకగ్రీవ నిర్ణయాలకు దారితీసే సంస్థాగత చర్చలలో ఒక సాధారణ భాగం' అని పేర్కొంటూ దాని తీవ్రతను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేసింది. ఈ విషయమై ప్రతిపక్షాల ఆందోళనను రాజ్యాంగ సంస్థలపై దాడిగా అభివర్ణించి ప్రయత్నం చేస్తున్నారు. పైగా, ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేనివారు, వరుసగా ఓటమికి గురవుతున్న వారు ఎన్నికల వ్యవస్థనే ప్రశ్నిస్తున్నారని అంటూ విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగంపై దాడిగా చిత్రీకరిస్తున్నారు. ఈ విషయమై పార్లమెంట్‌లోగాని, మీడియా సమావేశంలో గాని, మరే బహిరంగ వేదికలపై గాని చర్చించే సాహసం చేయలేని నేతలు అధికార పార్టీ నాయకులతో మీడియా సమావేశాలలో ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే రోజు బిజెపి ముఖ్యమంత్రులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, పలువురు కేంద్ర మంత్రులు దేశవ్యాప్తంగా ఈ విషయంలో ప్రతిపక్షాలను విమర్శిస్తూ ఒకే విధమైన ప్రకటనలు చేయడం గమనిస్తే అధికార పక్షం ఓ విధమైన ఆత్మరక్షణలో పడినట్లు స్పష్టం అవుతుంది. సిఇసి జ్ఞానేశ్ కుమార్‌పై దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు, ఆందోళనల అణచివేతకు ప్రభుత్వం పాల్పడుతున్న నిరంకుశ వైఖరులను గమనిస్తుంటే కేంద్ర ప్రభుత్వం అసహనంగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడి అవుతుంది. ప్రజాస్వామ్యానికి గర్వంగా నిలిచేలా స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు నిర్వహించి పర్యవేక్షించడానికి రాజ్యాంగం ద్వారా ఏర్పడిన పవిత్రమైన సంస్థ భారత ఎన్నికల సంఘంకి ఇప్పుడు గతంలో ఎన్నడూ లేనివిధంగా కళంకం అంటుకుంది. గత 20, 30 ఏండ్లుగా ఎన్నోసార్లు ఓటు వేసిన పౌరుల ఓటు హక్కును ఇటీవల 'సర్' పేరిట తొలగించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇదేంటి దశాబ్దాల పాటు ఓటేస్తున్నాం కదా, పేరెందుకు తొలగించారు? అని అడిగిన పౌరులకు సరైన సమాధానం చెప్పే వారే కరువయ్యారు. దేశ ఉపప్రధానిగా పనిచేసిన రాజకీయ కురువృద్ధుడు ఎల్‌కె అద్వానీ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లతోసహా ఢిల్లీలోనే ఎన్నికల కమిషనర్లుగా, న్యాయమూర్తులుగా పని చేసిన ప్రసిద్ధుల పేర్లే జాబితాలో చోటుచేసుకోకపోవడం విస్మయం కలుగుతుంది. మొత్తం ఎన్నికల యంత్రాంగం కుప్పకూలిందా? అనే అనుమానాలకు దారితీస్తుంది. ఎన్నికలసమాచారం చూడండి ఎన్నికల కమిషన్‌పై వస్తున్న విమర్శలకు నేరుగా కమిషన్ సమాధానం ఇవ్వకుండా, కమిషన్‌కు అధికార ప్రతినిధులం తామే అన్నట్లు బిజెపి నేతలు సమాధానాలు ఇస్తున్నారు. సర్ పేరిట ఒక వర్గం వారి ఓట్లను తొలగిస్తున్నారన్న ఆరోపణలకు కూడా ఇసిఐ నుంచి నేరుగా సమాధానం లేదు. బంగ్లాదేశ్, మయన్మార్ లాంటి అక్రమ వలసదారులను ఏరివేయడానికి ఇది ఎంతో ప్రయోజనకారి అంటూ బిజెపి నేతలు సమర్థించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఆ విధంగా ఎంతమందిని తొలగించారో వివరణ ఇవ్వడం లేదు. ఇటీవల జరిగిన సర్‌లో డూప్లికేట్, మరణించిన వారి ఓటర్లను తొలగించామని చెబుతున్నా అలాంటి వారి సంఖ్య రెండు నుంచి ఐదు శాతం మాత్రమేనని డాటా చెబుతున్నది. అంటే మిగిలిన 95 శాతం మంది అర్హులకు అన్యాయంగా ఓటు హక్కు తొలగించినట్టేనా? దీనిపై ఏం చెబుతారని పౌరులు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ లో హోంమంత్రి ఇచ్చిన ఓ సమాధానంలో సరిహద్దులో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశ్ పౌరులను 12 ఏళ్ళ మోడీ పాలనలో కన్నా ఎక్కువ మందిని పదేళ్ల మన్మోహన్ సింగ్ హయాంలో వెనుకకు పంపినట్లు గణాంకాలు ఇచ్చారు. ఇప్పటికే 13కోట్ల మంది వరకు ఈ ప్రక్రియలో ఓట్లు కోల్పోయారని ఒక వంక ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ వెల్లడి చేస్తుండగా, వారంతా ఓట్లు కోల్పోయిన్నట్లు కాదంటూ బిజెపి నేతలు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఎంత వాదించినా లక్షలాది మంది భారత పౌరులకు వారి ఓటు హక్కు వ్యతిరేకంను నిరాకరించే ఏ చర్యకైనా సమర్థించలేమని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ స్పష్టం చేయడం గమనార్హం. పైగా, సామూహిక ఓటు హక్కు రద్దు సహజంగానే ఏకపక్షమైనది అవుతుందని, అది అర్హులైన ఓటర్లను వారి సొంత దేశంలోనే రెండవ తరగతి పౌరులుగా మార్చగలదని ఆయన హెచ్చరించారు. ఎన్నికలసమాచారం చూడండి భారీ సంఖ్యలో దేశ పౌరుల ఓటు హక్కును హరించే ఏ ప్రక్రియ అయినా 'రాజ్యాంగ వ్యవస్థను ఉల్లంఘించడమే' అని తేల్చి చెప్పారు 'భారత రాజ్యాంగం పౌరులందర్నీ సమానంగా చూస్తుంది. ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కులేనివారు అని వర్గీకరించదు. భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ఉన్న పౌరులు, ఓటు హక్కు లేని పౌరులు అని రెండు వర్గాలు లేవు' అని ఆయన పేర్కొంటూ ఓ పౌరుడికి ఓటు హక్కు కలదన్నడం శరీరం నుండి ఆత్మను వేరుచేయడమే అని ఆయన చెప్పుకొచ్చారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ నిర్వహణలో ఎలక్షన్ కమిషన్‌కు ఉన్న అధికారాన్ని సుప్రీంకోర్టు ఏకగ్రీవంగా సమర్థించిన నాలుగు నెలల తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తగు సమయంలో సుప్రీంకోర్టు ఈ విషయంలో పౌరులకు బాసటగా నిలబడలేకపోవడంతోనే నేడు దేశంలో ఈ విషయంలో గందరగోళం నెలకొందని మరచిపోలేము.

అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

చైనా జిడిపి పెరగొచ్చు

ప్రపంచ బ్యాంక్ అంచనా

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది. ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ

ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే

50 శాతం సుంకాలు చాలా భారమే

నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

న్యూఢిల్లీ :

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్డ్‌ను విడుదల చేశారు. ఈ సందర్బంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

ఇంటర్నెట్:

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

తుంగతుర్తి అక్టోబర్ 07(అన్వేషనేత్రం):-

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో, మండల పరిధిలో ని పూరి గుడిసె ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు అందజేసిన,
తుంగతుర్తి శాసన సభ్యులు
మందుల సామేలు. పంపిణీ కార్యక్రమం తదుపరి మందుల సామేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల రూపాయలు అందజేసి ప్రతి పేద కుటుంబానికి, పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామేలు తో పాటు మోత్కూర్ మున్సిపల్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కులవివక్షకు వ్యతిరేకంగా మాదిగలు ఉద్యమించాలి

మాదిగల ఐక్యతతోనే రాజకీయ అధికారం సాధ్యం

మాదిగ మహాశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు మోత్కుపల్లి నర్సింహులు

నల్లగొండ, సెప్టెంబర్ 7 (అన్వేషనేత్రం):

మాదిగ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు రాజకీయ అధికారాన్ని సాధించాలంటే మాదిగలంతా ఐక్యంగా ఉద్యమించాలని మాదిగ మహాశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు మోత్కుపల్లి నర్సింహులు పిలుపునిచ్చారు. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ సామాజిక హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని అన్నారు. జిల్లాలో మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా మంత్రులు స్పందించకపోవడం బాధాకరమని నర్సింహులు అన్నారు. చింతపల్లి మండలం పి.కె. మల్లేపల్లి గ్రామంలో ఐకేపీ వీవోఏగా పనిచేస్తున్న గనిపెల్లి మాధవిని గ్రామసభలో ప్రజల సమక్షంలో కులం పేరుతో దూషించి దాడి చేసిన ఘటనపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కుప్పల అమర్నాథ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగలు, దళితులకు అండగా ఉంటామని చెప్పే నాయకులు బాధితులకు అన్యాయం జరిగినప్పుడు వారి పక్షాన నిలబడకపోవడం విచారకరమన్నారు. సమాజంలో ఇప్పటికీ కులవివక్ష కొనసాగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇటీవల పి.కె. మల్లేపల్లి యువతి ఎదుర్కొన్న పరిస్థితులను ప్రస్తావించిన నర్సింహులు, ఆ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఘటన అనంతరం మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించినప్పటికీ జరిగిన నష్టాన్ని తిరిగి భర్తీ చేయలేమని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ మహిళలు, యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. బాధితురాలికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక, చట్టపరమైన ప్రయోజనాలను వెంటనే కల్పించాలని, ఉద్యోగానికి సంబంధించిన అంశంలోనూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయంగా ఐక్యంగా ముందుకు రావాలి: మాదిగ యువత, అన్నదమ్ములు ఐక్యంగా పోరాడాలని నర్సింహులు పిలుపునిచ్చారు. సామాజిక హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడంతో పాటు రాజకీయ అధికారాన్ని సాధించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాజకీయ అధికారం సాధించాలంటే మాదిగ సమాజంలో ఐక్యత అత్యంత అవసరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మాదిగలకు ఉన్న జనబలం రాజకీయంగా కీలకమైందని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమ సామాజిక వర్గం ఐక్యత, రాజకీయ చైతన్యం కీలక పాత్ర పోషించేలా సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మాదిగలు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం పెరగాలని, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని నర్సింహులు కోరారు. మాదిగ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మోత్కుపల్లి నర్సింహులు నేతృత్వంలో కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కార్యక్రమంలో సంగెం ప్రసాద్, రుద్రవరం లింగస్వామి, మార్చర్ల సైదులు మాదిగ, కత్తుల జగన్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

అడ్వాన్స్ కంగ్రాట్యులేషన్స్ అన్న

సోదరులు శ్రీ సామా రామోహన్ రెడ్డి గారు మహబూబ్నగర్ రంగారెడ్డి -- హైదరాబాద్ గ్రాడ్యుయేట్స్ ' ఎమ్మెల్సీ కన్సిట్యూన్సీ కు
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా హృదయపూర్వక ముందస్తు శుభాకాంక్షలు.
ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ, పట్టభద్రుల సమస్యలను శాసన మండలిలో బలంగా వినిపించాలని ఆకాంక్షిస్తున్నాను.
గాదె శివ ఢ టీమ్
కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యంగ్ లీడర్

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని పోలీస్ కొలువు కొట్టాలి

క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరాలి: కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్గొండ, అక్టోబరు 7 (అన్వేషనేత్రం): ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులు అందుబాటులో ఉన్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను బుధవారం వారు పరిశీలించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడి ఉద్యోగ సాధనకు అవసరమైన పలు సూచనలు చేశారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే లక్ష్యంపై పూర్తి దృష్టి సారించడంతో పాటు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. శిక్షణలో బోధించే అంశాలను శ్రద్ధగా నేర్చుకోవడంతో పాటు ప్రతిరోజూ స్వయంగా చదువుకునేందుకు సమయాన్ని కేటాయించాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు కేవలం తరగతులకు హాజరైతే సరిపోదని, నిరంతర సాధన చేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. కలెక్టర్ సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సుమారు 350 మంది యువతీ యువకులకు 45 రోజులపాటు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించే రాత పరీక్షలతో పాటు ఎంపిక ప్రక్రియలోని వివిధ దశలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులను సమగ్రంగా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదవడం, గత ప్రశ్నపత్రాలను పరిశీలించడం, నమూనా పరీక్షలు రాయడం, సమయపాలన పాటించడం ద్వారా పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. శిక్షణ సమయంలో తలెత్తే సందేహాలను వెంటనే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. "భవిష్యత్తును మార్చుకునేందుకు ఈ ఉచిత శిక్షణ మంచి అవకాశం. 45 రోజుల శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణ, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి" అని ఎస్పీ సూచించారు. లక్ష్య సాధనకు ఆటంకం కలిగించే అనవసర విషయాలకు యువత దూరంగా ఉండాలని, సెల్‌ఫోన్, సామాజిక మాధ్యమాలను అవసరమైన మేరకే వినియోగించాలని తెలిపారు. శారీరక దృఢత్వానికి కూడా ప్రాధాన్యం ఇస్తూ ప్రతిరోజూ వ్యాయామం, పరుగు వంటి శారీరక సాధనలో పాల్గొనాలని సూచించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ శిక్షణ తరగతులను పరిశీలించి అభ్యర్థులకు అందుతున్న భోజన, సౌకర్యాలు, శిక్షణ విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, పోలీస్ శిక్షణ కేంద్రం డీఎస్పీ నగేష్, ప్రత్యేక విభాగం సీఐ నాగరాజు, సీఐ కరుణాకర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్, హరిబాబు, ఎస్ఐలు, సిబ్బంది, సుమారు 350 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికే పెద్దపీట

మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 07 (అన్వేషనేత్రం):

పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి తెలిపారు. బుధవారం పట్టణంలోని 18వ వార్డులో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సీసీ డ్రైన్ నిర్మాణంతో వర్షాకాలంలో మురుగునీరు నిలిచిపోకుండా ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు మాలోత్ చంద్రు నాయక్, నిమ్మల వెంకన్న మున్సిపల్ డి.ఇ.ప్రదీప్ రెడ్డి,ఏ.ఇ.తిరుమలయ్య వార్డు అధికారి నాగార్జున వార్డు ప్రజలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జన సమితి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా ధర్మార్జున్ నియామకం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 07 (అన్వేషనేత్రం):

తెలంగాణ జన సమితి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా సూర్యాపేట చెందిన న్యాయవాది సీనియర్ తెలంగాణ జన సమితి నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు కుంట్ల ధర్మార్జున్ పార్టీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఉత్తర్వులు జారీ చేశారు. విప్లవ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ప్రయాణం మొదలెట్టి విప్లవోద్యమ నాయకుడిగా ఎదిగి పౌర ప్రజాస్వామ్య ఉద్యమంలో క్రియాశీలకంగా కొనసాగిన ధర్మార్జున్ తరువాత మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక డివిజన్ కమిటీ స్థాయి నుండి రాష్ట్ర కార్యదర్శి వరకు అంచలంచలుగా ఎదిగాడు తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భాగస్వామిగా ఉంటూ అరెస్టులను జైలును ఎదుర్కొంటూ తన సహచర ఉద్యమకారులు కాపాడుకుంటూ క్రియాశీలక పాత్ర పోషించారు. 2018లో ఆనాడు ఉన్న ప్రత్యేక పరిస్థితుల్లో ఏర్పడిన తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భావ సభ్యుడిగా కొనసాగుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జిగా పార్టీ పలు అంతర్గత కమిటీలకు బాధ్యుడిగా వ్యవహరిస్తూ ఉన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర ప్లీనరీ నిర్ణయం మేరకు కొత్త కమిటీని ప్రకటించిన కోదండరాం మొదట నుండి తనకు తోడుగా వెన్నుదన్నుగా ఉన్న ధర్మార్జునని సీనియర్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణఅమరుల, ఉద్యమకారుల ఆకాంక్షల సాధన లక్ష్యంగా కొనసాగుతా ధర్మార్జున్ తనను రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా నియమించిన కోదండరాం కి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమం అమరవీరుల మరియు ఉద్యమ ఆకాంక్షల సాధన కొరకు ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కొరకు నిరంతరం ప్రజా ఉద్యమాలతో మమేకమవుతూ ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ధర్మార్జున్ అన్నారు తెలంగాణ సాధన తోను పాలకవర్గాల మార్పుతోను తమ లక్ష్యం నెరవేరలేదని మారాల్సింది పాలకులు కాదని పాలన విధానాలే అని ఆయన అన్నారు. నేడు ప్రజలు కేంద్రంగా కాకుండా పెట్టుబడి కేంద్రంగా ప్రధాన రాజకీయాలు నడుస్తున్నాయని వీటి మార్పు లక్ష్యంగా దీర్ఘకాలిక ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని ఆయన అన్నారు.

రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన

టైర్లు దగ్ధం చేసి భారీ నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :07 (అన్వేషనేత్రం):

కేంద్ర ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేసి ఓటు చోరీ పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు మరికొందరి అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యల సూచనలతో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు జావేద్ బేగ్ ఆధ్వర్యంలో టైర్లు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓట్ చోరీకి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పిన్న నాడు ఎవరు పట్టించుకోలేదని నేడు సిఇసి జ్ఞానేశ్ కుమార్ ఆలంబిస్తున్న తీరుతో తేటతెల్లమైందని అన్నారు. కమిషన్లోని మిగతా ఇద్దరు సభ్యుల తీర్మానం లేకుండా జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా అధికార బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండే సామాజిక వర్గాల ఓట్లను తొలగించేందుకు భారీ కుట్రను చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం జ్ఞానేశ్ కుమార్ ను విధుల నుండి తొలగించి అరెస్టు చేసి ఓటు చోరీపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, అంజద్ అలీ , జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు నాగుల వాసు, భానుతు సైదులు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినపల్లి జానయ్య,గడ్డం వెంకన్న,ఇక్బాల్ అహ్మద్,రుద్రంగి రవి, నరేందర్ నాయుడు, సాయి నేత,దలాల సాయి నవీన్, సాజిత్ ఖాన్ (నీడ్స్),గుణగంటి సైదులు యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాణాల పవన్, కోఆర్డినేటర్ విజయ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనిల్ మల్లేపాక, దంతాల నవీన్, యూత్ కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షులు కప్పల మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, రఫీ, ఆదిల్ భార్గవ్, శివ,భారత్, అభి, అనిల్, సుహాస్, మహేష్ ,పండు,రమేష్, శేకర్, చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న డా. ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

నాగార్జునసాగర్ నియోజకవర్గం

ముకుందాపురం,రేఖ ఫంక్షన్ హాల్
త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామ వాస్తవ్యులు దొరెపల్లి ఏడుకొండల్ -భవాని ల గార్ల కుమార్తె ది రూప శ్రీ కుమారుడు ది గణేష్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన డా. ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం జానయ్య, తుమ్మడం గ్రామ మాజీ ఫీజిజ పెదమా యాదయ్య, యూత్ అధ్యక్షులు పోతనబోయిన రవి యాదవ్, జర్నలిస్ట్ దాసరి వెంకటేష్, రావుల రాము యాదవ్,గంగుల లింగస్వామి యాదవ్, చింతచర్ల వెంకన్న, బుర్రి సతీష్ యాదవ్,దాసరి శివ కృష్ణ, గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ గారి ఆశయం
.ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం
.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రధాన మంత్రి కోసం కాదు
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

గవర్నర్ కోటాలో డా. పెరుమాండ్ల రామకృష్ణ కు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

-- అజ్మీర వెంకట్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్

హనుమకొండ , అక్టోబర్ 7: మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రముఖ వైద్యులు, ప్రజాసేవకులు డా. పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకు లంబాడి హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ విజ్ఞప్తి చేశారు.ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన డా. రామకృష్ణ, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రజా సమస్యలు, దళిత--బహుజన సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం సుమారు 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఆయనకు మద్దతుగా సిఫారసు లేఖలు ఇచ్చారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్ని కేసులు ఎదురైనా పార్టీ మారకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగారని తెలిపారు.గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో తనకు టికెట్ అవకాశం లేకపోయినా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తనకు టికెట్ వచ్చినప్పుడు ఎంత కష్టపడతారో అదే స్థాయిలో కష్టపడి పనిచేసి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను

కాంగ్రెస్ నాయకత్వం గుర్తించాలని కోరారు.రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలు, బలహీన వర్గాలకు నిరంతరం వైద్య, సామాజిక సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్"గా గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజాసేవకు అంకితమై హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలోని ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి సేవా కార్యక్రమాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఆయన సేవలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా విదేశాల నుంచి కూడా పలు సామాజిక సేవా అవార్డులు లభించాయని తెలిపారు.వైద్య రంగంలో అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమకారుడిగా, దళిత--బహుజన వర్గాల గొంతుకగా పనిచేస్తున్న డా. రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే మాదిగలతో పాటు పేదలు, దళిత--బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించినట్లవుతుందని అజ్మీర వెంకట్ నాయక్ పేర్కొన్నారు. కావున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు డా. పెరుమాండ్ల రామకృష్ణ సేవలు, పార్టీ పట్ల ఆయన నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని లంబాడి హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బానోతు లక్ష్మణ్ నాయక్ భాస్కర్ నాయక్ పంతుల్య వీరన్న సమ్మిలాలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి గారి వ్యక్తిత్వాన్ని అడ్డదారిలో దెబ్బతీసే బిఆర్ఎస్ బీజేపీ కుట్రలను సహించేది లేదు: డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల

సోషల్ మీడియా దుష్ప్రచారంపై డీజీపీ గారు చట్టపరమైన చర్యలు తీసుకోని, నిందుతులను జైలుకు పంపాలని కోరారు హనుమకొండ , అక్టోబర్ 7: తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి వ్యక్తిత్వం, ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య, నిరాధార ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ నేత డా. పెరుమాండ్ల రామకృష్ణ తీవ్రంగా ఖండించారు.బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన కొంతమంది నాయకులు రాజకీయ విమర్శల పేరుతో ముఖ్యమంత్రి గారి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సోషల్ మీడియా పోస్టులు చేయడం సరికాదన్నారు. సినిమా నటిని ఉద్దేశించి లేదా వారితో ముఖ్యమంత్రి గారికి సంబంధాలు ఉన్నట్లు నిరాధారమైన ప్రచారం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.రాజకీయంగా రేవంత్ రెడ్డి గారిని ఎదుర్కోలేక అడ్డదారిలో సిఎం గారి వ్యక్తిగత పరువుకు భంగం కలిగించే అసత్య ప్రచారాన్ని మాత్రం సహించేది లేదని డా. రామకృష్ణ స్పష్టం చేశారు. ఇలాంటి పోస్టులు చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ గారిని మరియు సంబంధిత పోలీసు అధికారులను ఆయన కోరారు.

జెట్‌ప్రోలులో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు గారు పరిశీలించారు నాణ్యత విషయంలో రాజీపడకూడదని, త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, గుత్తేదారులకు సూచించారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రజాప్రభుత్వం చేపడుతున్న అతిపెద్ద విద్యా సంస్కరణ ఇదేనని మంత్రి తెలిపారు.

బిడ్డ వైద్యానికి రూ.2 లక్షల సాయం

మూగ, చెవిటి దంపతుల చిన్నారికి అండగా నిలిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ /హైదరాబాద్, సెప్టెంబర్ 7 (అన్వేషనేత్రం):

కష్టాల్లో ఉన్న ఓ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండగా నిలిచారు. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించి, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పనిగిరి గ్రామ నివాసులు జంపాల మహేష్‌కుమార్, రజిత దంపతులు మూగ, చెవిటివారు. వారికి జన్మించిన బిడ్డ కూడా అదే సమస్యతో పుట్టింది. వైద్య చికిత్స అందిస్తే చిన్నారి మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు చెప్పడంతో తల్లిదండ్రుల్లో ఆశ చిగురించింది. అయితే చికిత్సకు లక్షల్లో ఖర్చవుతుందని తెలియడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సానుకూలంగా స్పందించారు. చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. వైద్య చికిత్స కోసం తక్షణ సాయంగా రూ.2 లక్షలు అందించారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించే విషయంలో వైద్యులతో స్వయంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు. బిడ్డ విషయంలో ఆందోళన చెందవద్దని, అవసరమైన సహాయం అందించేందుకు అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

-నిరుపేదలకు వైద్యం అందిస్తున్న పేదల డాక్టర్ రామకృష్ణ!
-అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ రామకృష్ణ!
-గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీకి అర్హుడు!
-సీఎం,మంత్రులు, దృష్టి సారించాలి!
-రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే!

07/10/2026: హనుమకొండ

తెలంగాణ రాష్ట్రంలో దళిత బహుజన,అణగారిన వర్గాలు, ముఖ్యంగా మాదిగ,మాదిగ ఉపకులాల హక్కుల కోసం గత 20 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు,సీనియర్ కాంగ్రెస్ నేత డాక్టర్ పెరమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే డిమాండ్ చేశారు.బుధవారం హన్మకొండలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడిగా, సామాజిక కార్యకర్తగా, డాక్టర్ గా,పెరుమాండ్ల రామకృష్ణ విద్య, వైద్య రంగంలో ఎంతో సేవ చేశారని,ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కూడా కీలక పాత్ర పోషించారని, రామకృష్ణ హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు.రామకృష్ణ ట్రస్టుతో పాటు కాకతీయ మ్యూచివల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సోసైటీ (కేమాక్స్)అనే సహకార సంస్థను స్థాపించి పేద వర్గాలకు ఆర్థిక చేయూత అందించారని,గత ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేశారని గుర్తు చేశారు.సామాజిక న్యాయం కోసం నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్,మెదక్, జిల్లాల్లో మాదిగ,దళిత, బహుజన వర్గాల యువతను చైతన్యం చేసి, విద్య, ఉపాధి,ఉద్యోగాలలో రిజర్వేషన్ ఫలాలు అందేలా పోరాడాతూ సమ సమాజ నిర్మాణానికి పాటు పడుతున్నారని స్పష్టం చేశారు.కుల,మత,వర్గ,
రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయం కోసం పనిచేస్తూ సామాజిక సేవ ప్రాతిపదికన గవర్నర్ కోటాలో ఆర్టికల్ 171(3) ప్రకారం ఎమ్మెల్సీ పదవికి డాక్టర్ పెరమాండ్ల రామకృష్ణ పూర్తిగా అర్హులు అని అన్నారు.
కావున దళిత బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అయిన డాక్టర్ పెరమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి,అణగారిన వర్గాల గొంతును శాసనమండలిలో వినిపించేలా చేయాలని ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టి సారించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తుమ్మ కిరణ్,తాళ్ళపెల్లి రమేష్ గౌడ్,మేకల కుమార్ యాదవ్,కుక్కల అశోక్ తదితరులు పాల్గోన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేట్ అయిన సామా రామోహన్ రెడ్డికి దానం నాగేందర్ అభినందనలు

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేట్ అయిన శ్రీ సామా రామోహన్ రెడ్డి గారిని మాజీ మంత్రి, శ్రీ దానం నాగేందర్ గారు మరియు కాటూరి రమేష్ నరికేల్ల నరేష్ కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సామా రామోహన్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేసి, ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేట్ అయినందుకు అభినందించారు.అనంతరం గ్రాడ్యుయేట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ

సమావేశం ప్రధానంగా గ్రాడ్యుయేట్ల సమస్యలు, వారి అభిప్రాయాలు మరియు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకోవడం, ఎన్నికల కార్యాచరణపై చర్చించడం కోసం నిర్వహించారు.గ్రాడ్యుయేట్లు తమ సమస్యలు, సూచనలు మరియు అభిప్రాయాలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రక్రియలో సమన్వయంతో పనిచేయాల్సిన అంశాలపై కూడా చర్చించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యుయేట్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం

శేరిపల్లి, రత్యతండాలో మహిళా సమాఖ్య భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

నల్లగొండ /దేవరకొండ, సెప్టెంబర్ 7 (అన్వేషనేత్రం):మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలంలోని శేరిపల్లి, రత్యతండాలో మహిళా సమాఖ్య భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, పొదుపు సంఘాల కార్యకలాపాలకు ఈ భవనాలు ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పొదుపు, రుణ సదుపాయాలతో పాటు జీవనోపాధి కార్యక్రమాలు, ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు, చిన్న వ్యాపారాలకు బ్యాంకు రుణాల ద్వారా సహకారం అందిస్తున్నామని చెప్పారు. మహిళల కోసం ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ సమస్యలపై ఆరా: భవనాల ప్రారంభోత్సవం అనంతరం బాలు నాయక్ ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు, తాగునీరు, మురుగు కాలువలు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం: రత్యతండాలో ఆర్. శిరీష--హన్మంత్

దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమాల్లో అధికారులు, వడిత్య పద్మ, వద్య గోమి, మారుపాకుల సురేష్ గౌడ్, కొర్ర రామ్‌సింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, ఆర్. శంకర్ నాయక్, రామావతు శ్రీను, జబ్బర్, బిక్కు, సైదా, రమేష్, జబ్బు అంజి యాదవ్, కోఠి, వార్డు సభ్యులు, గోపుల లింగయ్య, మాల సురేందర్ రెడ్డి, ఇంద్రకంటి యాదవాచారి, ఇంద్రకంటి శ్రీనివాసాచారి, గోపాల్‌సింగ్, ధరమ్‌సింగ్, వడిత్య వెంకటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ రోజు అనగా 07-10-2026 బుధవారం హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మిద్దెల జితేందర్ గారు తన ఛాంబర్ లో మీడియా తో మాట్లాడుతూ నల్గొండ -ఖమ్మం -వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీయుత గౌరవనీయులు ా×జజ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారికి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ లలో ఉన్నటువంటి సేవాదల్ కాంగ్రెస్ గ్రామ స్థాయి నుండి జిల్లా అధ్యక్షులు వరకు అందరూ కలిసి సమిష్టిగా కృషి చేసి మన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షునిగా కోరుకుంటున్నాను. ఈ మీడియా సమావేశంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ సేవాదల్ ప్రధాన కార్యదర్శి కోడి. వెంకటయ్య, చ్?వేంల మండల కాంగ్రెస్ సేవాదల్ మండల్ ప్రెసిడెంట్ అంగోత్ ఖాసీం నాయక్, మండల కాంగ్రెస్ సేవాదల్ ప్రధాన కార్యదర్శి జైత్రామ్ నాయక్, తదితర సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ నాయకులు పాల్గొన్నారు.

రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండించిన - దైద రవీందర్

నకిరేకల్ నియోజకవర్గం

ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి - దైద రవీందర్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్షాల గొంతు నొక్కేందుకు నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఏసీనెట్ సాఫ్ట్‌వేర్ అంశాలపై ప్రశ్నించేందుకు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వైపు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న విపక్ష నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు ప్రధాన ఎన్నికల కమిషనర్ నిష్పాక్షికంగా వ్యవహరించడంలో విఫలమయ్యారని, విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే అరెస్టులకు పాల్పడ్డారని దైద రవీందర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని కొనసాగిస్తుందని స్

హైదరాబాద్ :-

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, శ్రీ భట్టి విక్రమార్క గారిని ఈరోజు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన నకిరేకల్ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారు. వారి తో పాటు పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు పున్న జగన్ మోహన్ గారు, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, బాచుపల్లి గంగాధర్,జుఖిఎం చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,జినుకల ప్రభాకర్, గుత్త నర్సింహా రెడ్డి రామిని రమేష్, పిట్టా వెంకట్ రెడ్డి, శంభాల వెంకన్న లియాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు పూస బాలకిషన్ గారు

పేదలకు వరం ఒక ప్రాణానికి అండగా... ఒక కుటుంబానికి భరోసాగా

హైదరాబాద్:

రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన సింగనబోయిన నరేష్, ా/శీ శ్రీహరిలి గారు ఇటీవల ప్రమాదానికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారి ప్రత్యేక చొరవతో, జిల్లా నాయకులు శ్రీ పూస బాలకిషన్ గారి సహకారంతో ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యవసర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- (రొండు లక్షల యాభై వేల రూపాయలు)విలువైన ూజ చెక్కును అందజేశారు.లి

ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తన ఛాంబర్‌లో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు శ్రీ వేముల వీరేశం గారు నరేష్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.

గతంలో కూడా నరేష్ కుటుంబానికి రెండు సార్లు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని, పేద ప్రజలకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని శ్రీ వేముల వీరేశం గారు తెలిపారు.లి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, “ నిరుపేదల ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్స సమయంలో లిముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోంది అని అన్నారు

హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఒడితల ప్రణవ్ బాబు గారి ఆదేశాలతో కమలాపూర్ మండలానికి =ఔా క్రింద కోటి రూపాయలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి సమర్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం జాన్సీరాణి

కమలాపూర్ మండలం కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీ తో సహా మండలంలోని 23 గ్రామాలలో త్రాగునీటికి సంబంధించి పైప్ లైన్లు, బోర్ మోటార్స్, సైడ్ కెనాల్స్, తదితర పనుల పనుల నిమిత్తం మండల సర్వసభ్య సమావేశంలో మండలంలోని గ్రామ సర్పంచుల అభ్యర్థన మేరకు నిధుల మంజూర్కై ఒడితల ప్రణవ్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లగా, వారి ప్రతిపాదనతో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గారు హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బజ్పాయ్ గారిని కలిసి తక్షణమే కోటి రూపాయల నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించనైనది. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి గారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం, మరియు నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు గారు ఎల్లప్పుడూ ముందుంటారని తెలియజేసినారు...

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ాజ డిపార్ట్మెంట్ కుటుంబ సభ్యులకు నమస్కారములు

అక్టోబర్ 2 నుండి 8 వరకు నిర్వహిస్తున్న ప్రజా స్వామ్య పరిరక్షణ వారంలో బాగంగా సీఈసీ జ్ఞనేష్ కుమార్ ను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ....

ఏఐసీసీ పిలుపు మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు సంయుక్తంగా నిర్వహించ బోయే ప్రజా స్వామ్య పరిరక్షణ యాత్రను విజయ వంతం చేయవలసిందిగా కోరుతున్నాను

ఇట్టి కార్య క్రమంలో పార్లమెంట్ సభ్యులు గౌరవ ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు
రాష్ట్ర చైర్మెన్ లు
ప్రజా ప్రతినిధులు
టీపీసీసీ డీసీసీ
నాయకులు మరియు అఖిల పక్షం నాయకులు పాల్గొన నున్నారు
అక్టోబర్ 07/10/26 బుధవారం
సమయం
10 గంటలకు
ప్రారంభ స్థలము
పోచమ్మ మైదాన్ సెంటర్ రాణీ రుద్రమ దేవి జంక్షన్
ముగింపు స్థలం/
కాశీబుగ్గ అంబేత్కర్ విగ్రహం వరకు
కావున కాంగ్రెస్ పార్టీ ాజ డిపార్ట్మెంట్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు కారవర్గం మండల చైర్మెన్ లు
డివిజన్ కమిటీ
చైర్మన్ లు పాల్గొని కార్య క్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా కోరుతున్నాను

ఇట్లు చిలువేరు శ్రీనివాస్
చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ాజ సెల్ వరంగల్

నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం కట్టంగూర్ మండల కేంద్రంలో హైకోర్టు న్యాయవాది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చత్రపతి గారి సతీమణి జుశ వీూజ అనురాధ గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు
గౌరవశ్రీ కొండేటి మల్లయ్య గారు
ఈ కార్యక్రమంలో
సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్
మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ యాదవ్
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల వెంకన్న మాజీ శివాలయం చైర్మన్ చనగోని వెంకన్న గౌడ్,చౌగోని సాయిలు మేడి ఈదయ్య నర్సింగ్ దుర్గయ్య సురేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది

నాగార్జునసాగర్

ఎల్ నినో ప్రభావం వల్ల మన రైతాంగం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని,అక్టోబర్ 8న నా జన్మదినం సందర్భంగా ఎలాంటి కేకులు,ఫ్లెక్సీలు,హోర్డింగులు లేదా ఆర్భాటపు వేడుకలు చేయవద్దని నాయకులను,కార్యకర్తలను,అభిమానులను కోరుకుంటున్నాను,
ఆడంబరాలకంటే ఆపదలో ఉన్న వారికి సాయపడటమే నిజమైన అభిమానం.
మీ నిండు మనసుతో ఇచ్చే ఆశీస్సులే నాకు కొండంత బలం

ముఖ్య గమనిక

నియోజకవర్గ క్యాంపు కార్యాలయానికి కానీ,హైదరాబాదులోని నివాసమునకు కానీ,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయుటకు రావద్దని మనవి.

మీ సేవకుడు,
కుందూరు జయవీర్ రెడ్డి
శాసనసభ్యులు నాగార్జునసాగర్
నియోజకవర్గం.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట

భారత్ తరపున ఆడటం
వేరే ఫీలింగ్!

వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్

ఆసియా క్రీడల్లో భారత్ తరపున ఆడటం.. అందులోనూ పతకం కోసం పోరాడటం చాలా ప్రత్యేకమైన అనుభూతినిస్తుందని వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అన్నాడు. సాధారణ అంతర్జాతీయ మ్యాచ్‌లతో పోలిస్తే ఆసియా క్రీడల్లో కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుందని చెప్పాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో ఇషాన్ కిషన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 80 పరుగులతో రాణించి భారత్ 169 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం భారత బౌలర్లు శ్రీలంకను కేవలం 45 పరుగులకే ఆలౌట్ చేయడంతో భారత్ ఘన విజయం సాధించింది. "భారత్ కోసం ఆడుతున్నప్పుడు.. ముఖ్యంగా పతకం కోసం ఆడుతున్నప్పుడు మనసులో ఏదో ప్రత్యేకమైన భావన ఉంటుంది. ఇక్కడ బీసీసీఐ కోసం కాదు.. మొత్తం దేశం కోసం ఆడుతున్నామనే ఫీలింగ్ వస్తుంది. చుట్టూ భారత జెండాలు కనిపించడం, అభిమానులు పెద్ద సంఖ్యలో మద్దతు ఇవ్వడం ఆ అనుభూతిని మరింత పెంచుతుంది. బయటకు చూపించకపోయినా లోపల మాత్రం కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుంది" అని ఇషాన్ చెప్పాడు. పగుళ్లు కనిపించే పిచ్‌పై బ్యాటింగ్ చేయడం అంత సులభం కాదని ఇషాన్ తెలిపాడు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం 150 పరుగులు చేస్తే సురక్షితంగా ఉంటామని ముందే అంచనా వేసినట్లు చెప్పాడు. ఒక బ్యాటర్ క్రీజులో కుదురుకుంటే చివరి వరకు ఉండి భారీ స్కోరు చేయాలన్నది జట్టు ప్రణాళికగా ఉందని వివరించాడు. "ఇలాంటి పిచ్‌లపై వ్యక్తిగత లక్ష్యాల కంటే జట్టు అవసరాలే ముఖ్యం. పరిస్థితిని గమనిస్తూ చిన్న చిన్న విషయాలపై దృష్టి పెట్టాలి" అని పేర్కొన్నాడు. ఇక శనివారం పాకిస్థాన్‌తో జరగనున్న స్వర్ణ పతక పోరుపై కూడా ఇషాన్ స్పందించాడు. మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచించకుండా ప్రశాంతంగా ఉండాలని, ఆ క్షణాలను ఆస్వాదిస్తూ ఆడాలని జట్టు భావిస్తోందన్నాడు. జపాన్‌లో లభించిన ఆతిథ్యంపై ఇషాన్ ప్రశంసలు కురిపించాడు. భాష సమస్య ఉన్నప్పటికీ స్థానికులు ఎంతో సహాయం చేశారని చెప్పాడు. భారత అభిమానులు ఎక్కడికి వెళ్లినా మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గెలిచినా ఓడినా తమకు అండగా ఉంటున్న అభిమానులకు ఎప్పటికీ కృతజ్ఞతలు చెబుతామని అన్నాడు.

సిరాజ్‌కు తృటిలో తప్పిన ప్రమాదం..

భారత్–వెస్టిండీస్ మూడో వన్డేలో మహ్మద్ సిరాజ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. రనౌట్ కోసం గుర్నూర్ బ్రార్ విసిరిన బంతి సిరాజ్ తలకు బలంగా తగిలేలా దూసుకొచ్చింది. ఆ సమయంలో సిరాజ్ నేలపై పడుకుని ఉండగా.. బ్రార్ వికెట్లను లక్ష్యంగా చేసుకుని బంతిని విసిరాడు. అయితే అదృష్టవశాత్తూ బంతి సిరాజ్ తలకు కొద్దిగా పైనుంచి వెళ్లిపోయింది. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన సిరాజ్.. ఏం జరిగిందో అర్థం కాక అలాగే చూస్తుండిపోయాడు. ఈ ఘటనను చూసిన రోహిత్ శర్మ నవ్వు ఆపుకోలేకపోయాడు. దీంతో మైదానంలో కాసేపు సరదా వాతావరణం నెలకొంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ వెస్టిండీస్ ముందు 352 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఆరంభంలో కోహ్లీ, గిల్ నిరాశపర్చినా.. రోహిత్, గైక్వాడ్ మ్యాచ్‌ను గాడిలో పెట్టారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

'ది ప్యారడైజ్' వసూళ్లే సాక్ష్యం..

నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ

సినిమా రివ్యూలకు, బాక్సాఫీస్ కలెక్షన్లకు ప్రత్యక్ష సంబంధం ఉండదని సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన నాని పీరియడ్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విజయాన్నే ఇందుకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రానికి మిశ్రమ, నెగెటివ్ రివ్యూలు వచ్చినా వసూళ్లు నిలకడగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమ్మారెడ్డి, "ది ప్యారడైజ్ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఒక్క భారత మార్కెట్లోనే రూ.120 కోట్ల వరకు రాబట్టింది. సినిమాను అధిక ధరలకు కొనుగోలు చేసిన బయ్యర్లు ప్రస్తుతం నష్టాల నుంచి బయటపడుతున్నారు. నైజాం ఏరియా డిస్ట్రిబ్యూటర్లు లాభాల్లోకి అడుగుపెట్టారు" అని వివరించారు. "రివ్యూలకు, వసూళ్లకు సంబంధం లేదని నేను మొదటి నుంచి చెబుతున్నాను. ఒకవేళ నెగెటివ్ రివ్యూల ప్రభావం నిజంగా ఉంటే, సినిమా వసూళ్లు వెంటనే పడిపోవాలి. కానీ ఈ చిత్రం రూ.100 కోట్ల మార్కును దాటి ఇప్పటికీ నిలబడింది" అని తమ్మారెడ్డి వ్యాఖ్యానించారు. సినిమాపై ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారాలు జరిగాయని తాను భావించడం లేదని, కానీ డబ్బులిచ్చి ఒక సినిమాను దెబ్బతీయడం మాత్రం మహా పాపమని ఆయన అన్నారు. ప్రేక్షకుల ఆదరణ ఉన్నప్పుడు విమర్శలు, పైరసీ వంటివి సినిమా విజయాన్ని ఆపలేవని ఆయన అభిప్రాయపడ్డారు.



నేను చాలా అదృష్టవంతుడిని..

టాలీవుడ్ లవ్ బర్డ్స్ రష్మిక మందన్న, విజయ్ దేవరకొండలు తమ సుదీర్ఘ ప్రేమాయణానికి తెరదించి ఈ ఏడాది ఫిబ్రవరిలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్‌లో తెలుగు, కొడవ సాంప్రదాయాల ప్రకారం వీరి వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత తొలిసారిగా ఈ జంట కలిసి నటిస్తోంది. అదే రణబాలి.. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 16న వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక–విజయ్ దేవరకొండలు పాల్గొన్నారు. రణబాలి సినిమా కోసం ఎంతో కష్టపడి పనిచేశాం.. అప్పట్లో వరి అన్నం దొరకడమే కష్టంగా ఉండేది. ఆ ఫీల్ తీసుకురావడానికి కొన్ని షాట్స్ కోసం మంచినీరు మాత్రమే తీసుకుని మూడు రోజుల పాటు ఉన్నాం. ఇందుకోసం రోజుకు 6 లీటర్లు మంచినీరు తీసుకునే విధానం నుంచి షూటింగ్ చివరి నాటికి కేవలం ఐస్ క్యూబ్స్‌తో దాహం తీర్చుకున్నా. చివరికి తట్టుకోలేక నా స్టాఫ్‌ని కొబ్బరి నీరు తీసుకురమ్మని చెప్పేవాడిని అని విజయ్ దేవరకొండ ఈ సినిమా షూటింగ్ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఇక మీ పెళ్లి జరిగిన తర్వాత ప్రతి నెలా వన్ మంథ్ యానివర్సరీ సెలబ్రెట్ చేసుకుంటారా అని యాంకర్ అడగ్గా.. దీనికి రష్మిక స్పందిస్తూ విజయ్ అలాంటివి సెలబ్రేట్ చేసుకోరు. కానీ కొంతమంది మాత్రం ఇలాంటి ఇష్టపడతారు. ప్రతి పుట్టినరోజూ ముఖ్యమైనదే, మనం రోజు రోజుకు పెద్దవారిగా అయిపోతున్నాం. ఈ భూమ్మీద ఎంతకాలం ఉంటామో తెలియదు, అందువల్ల సెలబ్రేషన్స్ అనేది ముఖ్యం. చిన్నదైనా పెద్దదైనా సెలబ్రేట్ చేసుకోవాలి.. కనీసం కేక్ అయినా కట్ చేసుకోవాలి అని రష్మిక అభిప్రాయపడ్డారు. దీనికి విజయ్ స్పందిస్తూ.. రష్మిక నా జీవితంలోకి సంబరాలను తీసుకొచ్చింది. ఇప్పుడిప్పుడే హాలిడేస్ ఎంజాయ్ చేస్తున్నాం.. కానీ నా దృష్టిలో ప్రతిరోజూ లేచిన దగ్గరి నుంచి యుద్ధం చేయాల్సిందే అన్నారు. పలు భాషలలో మాట్లాడటం, పనిచేయడం గురించి రష్మికను యాంకర్ ప్రశ్నించగా.. చిన్నప్పుడు నేను తమిళ సినిమాలు చూస్తూ పెరిగాను. అందువల్ల తమిళ్ మాట్లాడం కొంచెం తెలుసు.. మేనేజ్ చేయగలను. కానీ తెలుగు పూర్తిగా కొత్త భాష, కొత్త ఇండస్ట్రీ, పెద్ద పెద్ద డైలాగ్స్ ఇస్తున్నారు. నా అసిస్టెంట్ తెలుగోడు.. ఆయనకి ఏమైనా చెప్పాలంటే నేను ఖచ్చితంగా తెలుగు నేర్చుకోవాలి. ఇండస్ట్రీలో అందరితో తెలుగులో మాట్లాడాలి. కొన్ని పదాలు, వాటి మీనింగ్ నేర్చుకుందామని ట్రై చేశా. ఒకరు తెలుగులో మాట్లాడుతున్నారంటే వాళ్లకి రిప్లయ్ అదే భాషలో ఇవ్వాలని రష్మిక పేర్కొన్నారు. తనకి తమిళ్, కన్నడ, కొడవ, తుళు, తెలుగు, హిందీ మాట్లాడుతుందని విజయ్ ప్రశంసించారు.

'ఎవ్వరినీ వదిలిపెట్టను'

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ను దుర్వినియోగం చేస్తూ క్రియేట్ చేసిన 'చుట్టమల్లే ' సాంగ్ మార్ఫింగ్ వీడియోపై స్టార్ నటుడు జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ఏఐని ఉపయోగించి ఇలాంటి పనులు చేయడాన్ని నీచమైన చర్యగా అభివర్ణించారు. ఇది అసహ్యకరమైన, రోత పుట్టించే సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. దీని వెనుక ఉన్న వాళ్లను ఎవరినీ వదిలిపెట్టబోనని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'స్త్రీలను తల్లులుగా, దేవతలుగా పూజించే గడ్డ ఇది. ఈ 'మాతృదేవో భవ' అనేది ఒక మాట మాత్రమే కాదు. ఇది మన సంస్కృతిలో భాగం. అలాంటి ఈ గడ్డపై పుట్టిన కొందరు వ్యక్తులు, ఒక స్త్రీని అత్యంత నీచమైన రీతిలో అవమానించడానికి ఏఐని ఉపయోగించేలా దిగజారిపోయారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ను ఇంతటి నీచమైన దాన్ని సృష్టించేందుకు ఉపయోగించడం మాటల్లో చెప్పలేనంత సిగ్గుచేటు. చుట్టమల్లె వీడియోను మార్ఫింగ్ చేసిన ఘటన వెనుక ఉన్న వాళ్లను ఎవ్వరినీ నేను వదిలిపెట్టను. దీన్ని సృష్టించిన వారిపై, సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. దయచేసి ఇలాంటి కంటెంట్‌ను చూడవద్దు, ఇతరులకు షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఒకరికి జరిగింది. రేపు మీ తల్లి, సోదరి, భార్య లేదా కుమార్తె కావచ్చు. ఇది ఒక తీవ్రమైన సమస్య. ఏఐ దుర్వినియోగం చేయకుండా కఠినమైన నిబంధనలను తీసుకురావాలని ˘ ప్రభుత్వాన్ని కోరుతున్నాను'

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434